ఎన్నో హత్యలుచేసి
ఎవరికీ కనిపించని
ఆ అజ్ఞాత హంతకుడు
చివరికి దొరికాడా?

# అజ్ఞాతహంతకుడు




"నల్లమలై అడవుల్లో ఒక హంతకుడు తిరుగుతున్నాడు. గత మూడేళ్లనుండి డజను పైగా హత్యలు చేశాడు. ఆ వివరాలకు సంబంధించిన ఫైలు ఇదిగో... ఇక మీరు వచ్చేరు కాబట్టి ఈ మిస్టరీ విడిపోతుంది" నవ్వుతూ అన్నాడు ఎస్.పి.రాంప్రసాద్‌ను చూస్తూ.

రాంప్రసాద్‌కి క్రైం బ్రాంచ్‌లో చాలా పేరుంది. ప్రముఖ యువ నాయకుడి హత్య కేసులో కూపీలాగి, కుట్రదారుల గుట్టు రట్టుచేసి చివరకు హంతకి, హంతకుడు లొంగిపోయేటట్టు చేసిన మేథస్సు అతనిది.

స్పెషల్ ఇన్‌వెస్టిగేషన్ టీమ్ (సిట్) లో ప్రముఖుడు రాంప్రసాద్.

ఆరు అడుగుల రెండంగుళాల పొడవు, దానికి మేచింగ్ ఫిజిక్, తీక్షణమైన కళ్లు, పదునైన లేజర్ కిరణంలాటి మెదడు, తేనెను గుర్తించి దాని గురించి ఎంత దూరమైనా పోగల ఉదుముకున్నటువంటి ఘ్రాణశక్తి రాంప్రసాద్‌కి 'ఇన్—బోరన్ ఎస్పెట్స్'.

రాంప్రసాద్ బాచిలర్. వయస్సు ముప్పై అయిదు దాటుతున్నా పెళ్లి ఆలోచన పెట్టుకోలేదు. చీఫ్ సెక్రటరీ బెనర్జీ కూతురు అమృతా బెనర్జీ, హోమ్ మినిస్టర్‌గారి కూతురు పద్మిని, అస్సాం గవర్నర్ గారమ్మాయి సుష్మ కొయిరాలా రాంప్రసాద్‌ని ముగ్గులోకి దింపాలని ప్రయత్నించి విఫలురయ్యారు.

"మై లవర్ ఈజ్ మై వర్క్" అంటాడు రాంప్రసాద్. బి.ఎస్‌సి బోటనీ చదివి, విచిత్రంగా ఐ.పి.ఎస్ పాసై, పోలీసు



ఫోర్స్‌లో చేరిపోయాడు.

"హంతకుడి గురించి ఇంకా వివరాలు లేటెస్ట్‌వి— ఏమైనా వున్నాయా!" రాంప్రసాద్ ఎస్.పీ.ని అడిగాడు.

"ఈ హంతకుడ్ని ఎవరూ చూసిన దాఖలాలు లేవు. ఫోటోలు లేవు. కొంతమంది ప్రత్యక్ష సాక్షుల వర్ణన ప్రకారం మన వాళ్లో ఊహాచిత్రాన్ని తయారుచేశారు. అది

ఫైలులో వుంది. చిత్రమేమిటంటే ఇప్పటికి జరిగిన హత్యలన్నీ ఆడవాళ్లవే.

అడవిలో పుల్లలు ఏరుకునే వాళ్లనీ, కుంకుడుకాయలు, తేనె, తుమ్మజిగురూ, అడివి మామిడి పళ్లు సేకరించే ఆడవాళ్లను టార్గెట్‌గా చేసుకుని చంపేస్తున్నాడు...'' ఎస్.పి ఆగాడు.

''మర్డర్‌కి మోటివ్ ఏమిటి?''

''అదే మిస్టరీ. చంపబడ్డ ఆడవాళ్లు ధనవంతులు కారు. వాళ్లవంటిమీద నగలు తక్కువే. వంటిమీదున్న మంగళసూత్రాలు, నల్లపూసలు, దుద్దులు, ముక్కుపుడకలు యథాతథంగా ఉన్నాయి. వీడు 'సెక్స్ మేనియాక్' ఏమోనని అనుమానం వచ్చి ఆ యాంగిల్‌లో చూశాం. అజ్ఞాత హంతకుడు ఎవరినీ రేప్ చేసినట్టుగానీ, అనుభవించినట్టు గానీ ఆధారాలు లేవు...''

''అందరూ అలగా జనమేనా?—''

''ఒక్క ఎక్సెప్షన్, అష్టలక్ష్మి అని చిత్తూరు అమ్మాయి బోటనీలో ఎం.ఎస్‌సి చేసింది. ఎంఫిల్ అయి రీసెర్చి చేస్తూ వుండేది. చాలా బ్రిలియంట్ గర్ల్. ఆ అమ్మాయి ఏదో మొక్కలను పరిశీలించడానికి అడవిలోకి వెళ్లింది. ఆ అమ్మాయిని పొట్టన్న పెట్టుకున్నాడు. దుర్మార్గుడు. తల్లిదండ్రులు, అన్నలు ఒకటే ఇదిగా ఏడ్చారు. సౌటి స్టూడెంట్స్ బోరున ఏడ్చారు. అసలు అక్కడి నుంచే మనమీద ప్రెజర్ బాగా పెరిగింది...''

''అడుగుతున్నానని అనుకోకండి అఫ్‌కోర్స్ ఫైలులో వుంటుంది గాని— హంతకుడు ఉపయోగించే ఆయుధం ఏమిటి?—''

రాంప్రసాద్ అడిగాడు.

''మన తిరుపతి, మహబూబ్‌నగర్, శ్రీశైలం అడవుల్లో సామాన్యంగా దొరికే రాళ్లు. ఇవి సూది మొనలా కరుగ్గా వుంటాయి కదా! అవే ఆయుధాలు...''

రాంప్రసాద్ ఎస్.పికి సెల్యూట్ చేసి, ''నేను ఇన్వెస్టిగేషన్ ప్రారంభిస్తాను. హోటల్ 'విష్ణుధామ్'లో పదిహేడో నెంబర్ గది. ఏమైనా చెప్పాలంటే మఫ్టీలో ఎవరినైనా పంపించండి. ముందు యూనివర్శిటీకి వెళ్లి అష్టలక్ష్మి గురించి వాకబు చేస్తాను...'' అన్నాడు.

* * *

రాంప్రసాద్ అజ్ఞాత హంతకుడి ఫైలు పూర్తిగా చదివాడు. చనిపోయిన వాళ్ల పేర్లు కూడా సరిగా లేవు కొన్నిచోట్ల. పోలీసులంటే సహజంగా వుండే భయం, అసలు వాళ్లని వదిలేసి తమను పీడిస్తారనే అపోహవల్ల పరిశోధన సరిగా జరగలేదు.

అష్టలక్ష్మి వూరికి వెళ్లడమా, లేక యూనివర్శిటీకి వెళ్లడమా అని ఆలోచించి, యూనివర్శిటీకి వెళ్లడానికే నిశ్చయించుకున్నాడు రాంప్రసాద్.

అందుకు బలమైన మరో కారణం కూడా ఉంది.

బోటనీ డిపార్టుమెంట్ హెడ్‌గా సరోజ పనిచేస్తోంది.

సరోజ కాలేజీలో చదివేటప్పుడు తన

బిలవ్‌డ్— హార్ట్ థ్రాబ్...

సరోజతో తన ప్రేమ ఫలించివుంటే కథ ఇంకోలా వుండేది. విచిత్రమైన మనస్సు సరోజది. ఒకరోజు ఎంతో చనువుగా వుంటుంది. మరోరోజు ఏ జన్మలోనూ చూడనట్టు మొహం పెడుతుంది. మన సంసారం, పిల్లలు అన్న సరోజ, మరోమారు నా కెరీర్, వృత్తి, వుద్యోగం అంటుంది.

ప్రేమకు వెయ్యి విఘ్నాలంటారు. వినాయకుడికి ప్రేమయోగం లేదు కాబట్టే, కసిగా ఆ విఘ్నాలన్నీ ప్రేమకు పెట్టేశాడా?

రాంప్రసాద్ కాలేజీలో పాపులర్ ఫిగర్. మగ, ఆడ అనే భేదం లేకుండా అందరితో చనువుగా వుంటాడు. మాట్లాడతాడు. సలహాలిస్తాడు. సహాయం చేస్తాడు.

ఓరోజు సరోజ అంది. "రాం! నువ్వు ఎవరితోనూ మాట్లాడకూడదు— అతి చనువు పనికిరాదు—"


రాంప్రసాద్‌కి అర్థమైంది. సరోజలో స్త్రీ సహజమైన అసూయకన్నా ఎన్నో రెట్లు ఈర్ష్య వున్నట్లు తెలుసుకున్నాడు.

"సరోజా! నేను ఎవరితో మాట్లాడినా, చనువుగా ఉన్నా, సరస్సులో కమలంలాంటి నిన్ను తుమ్మెదలా చేరుకుంటాను. నాకు ప్లాస్టిక్ పూలలాటి వాళ్లతో పనేమిటి?" నవ్వుతూ అన్నాడు.

సరోజ సమాధానం చెప్పకుండా లేచి వెళ్లిపోయింది. "అగాధానికైనా అడుగు తెలుస్తుంది. కాని ఆడదాని మనస్సు అడుగు తెలుసుకోలేం" అని పెదవి విరిచాడు రాంప్రసాద్.

ఎంతో దగ్గరయి, పెళ్లి వరకు వచ్చిన వారి సమాగం క్రమంగా అకారణంగా పలుచబడిపోయింది.

రాంప్రసాద్‌కు అహం అడ్డు వచ్చింది. "నేనే ఎందుకు లొంగాలి? ఆడదానికి తనకే అంత వుంటే" ...సొలంటి వుడుకుమోత్తన



## పుణ్యాం!

విద్యార్థిని యిం టెస్టుగా అడిగాడు మాస్టారు "పుణ్యాత్ముడు అంటే ఎవరో రాజా..."

"కష్టపడి చదివే శ్రమలేకుండా క్వశ్చన్ పేపర్లు లీక్ చేసేవాడు సార్..."

"...!?!"

—ఎం.డి.రియాజ్ పాషా (సామర్లకోట)

 పు డైలాగులు అని అనుకుని పిసుక్కుని ఆగిపోయాడు.

అలాకాక తనే చొరవ తీసుకునుంటే, బ్రహ్మచారిలా ఇన్నాళ్లు వుండకపోయి వుండే వాడిని కాదు కదా— అనుకుంటూనే వున్నాడు రాంప్రసాద్— ఇన్నేళ్లయిన తర్వాత కూడా!

***

రూమ్ లాక్‌చేసి, రిసెప్షన్‌లో తాళం ఇచ్చి బయలుదేరాడు రాంప్రసాద్.

రిక్షా ఎక్కి యూనివర్శిటీ వైపు బయలుదేరాడు. ఊరికి దూరంగా వుంది యూనివర్శిటీ.

రాంప్రసాద్‌కు టెన్షన్‌గా వుంది. సరోజ ఎలా వుంది? తనకు కూడా ముప్పై దాటి వుంటుంది. కలువపూవులా ఇంకా ఫ్రెష్‌గా వుందా? లావయిందా? దృక్పథం ఇంకా సంకుచితంగా వుందా? ప్రొఫెసర్ అయి, డిపార్ట్‌మెంటల్ హెడ్ కాబట్టి పెద్దరికం వచ్చిందా?

యూనివర్శిటీ గేటుముందు రిక్షా ఆగింది. రిక్షాదిగి, రిక్షా వాడికి డబ్బులిచ్చి, యూనివర్శిటీలో బోటనీ డిపార్టుమెంట్ వెతుక్కుంటూ వెళ్లాడు.

పచ్చటి కొండలమధ్య వుంది యూనివర్శిటీ. "ఇదే అడవిలా వుంది. ఆ హంతకుడు ఇక్కడున్నా వుండొచ్చు' పైగా ఇది మహిళా యూనివర్శిటీ! తన కాబోయే విక్టిమ్‌ను ఎంచుకుంటూ ఇక్కడే ఎక్కడో ఆ హంతకుడు లేడు కదా!!!

తన ఆలోచనలకు తనకే నవ్వు వచ్చింది రాంప్రసాద్‌కి.

బోటనీ డిపార్టుమెంట్ బోర్డు కనపడింది.

క్లాసు జరుగుతున్నట్టుంది— తలుపులు ఓరగా వేసి వున్నాయి. డిపార్టుమెంట్ అంతా ఓసారి కలయచూశాడు.

"ప్రొఫెసర్ సరోజనీ దేవి, ఎమ్.ఎస్‌సి, పిహెచ్‌డి, మెంబర్ అండ్ విజిటింగ్ ఫేకల్టీ, బోటనీ యూనివర్శల్—" ఇలా ఎన్నో డిప్లొమాలు, మెంబర్‌షిప్‌లు.

క్లాసులోకి తొంగి చూశాడు రాంప్రసాద్

సరోజ—

కళ్లు జిగేల్మన్నాయి. తన సరోజ— అప్పుడెప్పుడో కాలేజీలో చూసినంత ఫ్రెష్‌గా— అందంగా— ఆరోగ్యంగా— సింపుల్‌గా — హుందాగా.

'ఎస్... షి ఈజ్ ప్రొఫెసర్! అలాగే వుంటుంది. వుండాలి...'

సరోజ చెప్పుకుపోతూ వుంది ఇంగ్లీషులో — స్టూడెంట్స్‌నుద్దేశించి.

"చెట్లు, మొక్కలు మనం అనుకున్నంత హార్మ్‌లెస్ ఏం కాదు. వీటిలో కొన్ని మనిషికి మేలు చేసేవయితే— మరికొన్ని హాని చేసేవి. కొన్ని వృక్షాలు మాంసాహారులు ఈ వృక్షాలు తమకున్న అనేక వూడలతో తమ దాపులకొచ్చిన జంతువులను పట్టుకుని భక్షిస్తాయి. ఎండిపోయిన ఎముకలను విసర్జిస్తాయి. మరికొన్ని మొక్కలు, అందమైన తమ పూలతో పురుగులను ఆకర్షించి, అవి కూర్చోగానే పూరేకులను మూసివేసి వాటిని బంధించి ఊపిరాడకుండా చేసి చంపేస్తాయి.

వ్యర్థ పదార్థాలను 'ఫుఫ్' అని వూదివేస్తు వూదేస్తాయి.

అయితే ఇవన్నీ అందరికీ తెలిసినవే!

తెలియని ఒక వింత వృక్షం ఇప్పుడు వెలుగులోకి వస్తోంది.

దీన్ని బొటానికల్ నేమ్ — 'డిస్ మాంతిసీయా—' ఇది అన్ని చెట్లలాగే వుంటుంది. పచ్చగా, విందుగా, పూలతో వుంటుంది. పూలు ఊదారంగులో, కొంచెం ఎరుపులో మందార పువ్వు పరిమాణంలో వుంటాయి. తియ్యటి మత్తెక్కించే సువాసన. దీని పళ్లు మధురంగా వుంటాయి. అయితే ఇక్కడే ఒక్క 'కాచ్' ఉంది. ఈ వృక్షం దరిదాపుల్లోకి వెళితే మనిషిలో చిత్రమైన మార్పు వస్తుంది. వివశుడవుతాడు. ఆటవిక ప్రవృత్తికి లోనవుతాడు. విపరీత మనో వికారాలకు లోనవుతాడు. జంతు ప్రవృత్తికి ప్రలోభింపపడతాడు. నిద్రాణంగా ఉన్న ఇన్‌స్టింక్ట్స్ రెచ్చగొట్టబడతాయి.

ఈ చెట్టు దగ్గరగా వెళ్లిన యువతో, యువకుడో, కామ వికారాలను అణుచుకున్న వారైతే, అవి కట్టలు తెంచుకుని ప్రవహిస్తాయి. వావి, వరుస, వయస్సు, తారతమ్యం ఏవీ వుండవు. అటువంటివాడు పశువుతో సంగమించడానికి వెనకాడరు. నేర ప్రవృత్తి వున్నవాడైతే, అకారణంగా హత్యలు కూడా చేస్తాడు. నిద్రాణంగా ఈర్ష్యాసుయాలు పేట్రేగి, తాము ఏం చేస్తుంటారో తమకే తెలియదు.

'మేడమ్— ఓ పరమ సాత్వికుడు— సే— గాంధీలాంటివాడు వెడితే...'' ఒక స్టూడెంట్ అడిగింది.

క్లాసంతా నవ్వులు.

''పటిష్టమైన మనసున్న వాళ్లకి ఏమీకాదు— వెల్— ఇవాళ్టికి క్లాసు ముగిద్దాం—''

అని బయటకు వచ్చింది సరోజ.

అప్పటికే రాంప్రసాద్ ప్రొఫెసర్ గది ముందుకు వచ్చేశాడు. ఒకరినొకరు చూసుకున్నారు— గొంతు చెప్పలేని, మెదడు ఆలోచింపలేని వేనవేల భావాలు— అంతలో

## మహాబలుడు



అరబ్బు ఖలీఫా ఇబ్నే అబీతాలిబ్ తన కాలంలో మహా బలవంతుడిగా ప్రసిద్ధికెక్కాడు. ఒకసారి అతను యుద్ధం చేస్తున్నప్పుడు డాలు విరిగిపోతే తన రక్షణ కోసం కోట ద్వారానికున్న ఓ చిన్న ఇనుప గేటుని ఊడలాగి డాలులా ఉపయోగించాడట. దీని బరువెంతనుకుంటున్నారు? 390 కిలోలపైనే. అసలా గేటుని ఎవర్నూ కదల్చనూ కూడా లేకపోయారు యుద్ధం ముగిసిన తర్వాత.

—అమ్మనుని రాజ్యశ్రీ

నే ఆనందం— మరలా అనుమానం— మరలా— అహం — మరలా స్టేటస్ గురించి ఆలోచన.

"మేడమ్! మీ గురించే వెయిట్ చేస్తున్నాను" రాంప్రసాద్ అన్నాడు— ముందు తనే.

"లోపలికి రండి" సరోజ అంది.

రాంప్రసాద్ లోపలికి వెళ్లాడు. హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌కు వుండదగ్గ స్థాయిలో వుందా గది. సోఫాలు, కుర్చీలు, విండో కర్టెన్లు, తివాచీ, ఎయిర్ కండిషనర్— పెద్ద టేబులూ, అల్మారాలు వాటినిండా బోటనీ పుస్తకాలు.

"నేను ఇక్కడ అపాయింట్ కాబడ్డ స్పెషల్ ఇన్‌వెస్టిగేటింగ్ ఆఫీసర్ని— అడవిలో హంతకుడి గురించి పరిశోధిస్తున్నాను—'

"వెల్— దటీజ్ గుడ్ మీరు రాంప్రసాద్ కదూ..."

"ఎస్— సరోజా—" ఆత్రంగా అన్నాడు రాంప్రసాద్.

"ప్రసాద్— యామ్ ఐ హేపీ— ఎన్నాళ్లకెన్నాళ్లకు— ఐ మిస్ యూ..."

ఆమె కంటిలో నీటి తెరను చూసి రాంప్రసాద్ చలించిపోయాడు.

ఎన్నో ఏళ్లుగా కట్టుకున్న ఉక్కు గోడలు తుత్తునియలయ్యాయి. ఇదరూ మరో మూడుగంటలు మూడు నిమిషాల్లా గడిపేశారు.

"ప్రసాద్! ఈ హంతకుడిని పట్టుకుంటే నీకేమిటి లాభం..." సరోజ అడిగింది.

రాంప్రసాద్‌కు ఏం చెప్పాలో అర్థం కాలేదు.

"ఇది నా డ్యూటీ— అది సరే— ఏదో మొక్క గురించి చెబుతుండగా విన్నాను— దిస్ మాంతిసియా— అది నిజంగా మానసిక భావాల్ని ప్రకోపింపచేస్తుందా..."

"ఎస్— అది వదిలెయ్యి— ఎక్కడున్నావ్? పెళ్లయిందా?"

"లేదు సరూ! మరి నీకు—"

"ఉహూ... నా రాకుమారుడు నాకు దూరమయ్యాడు—" అంది.

ఇద్దరిలో వయస్సు పెరిగింది. 'నన్ను పెళ్లిచేసుకో సరూ!' అనే ధైర్యం రాంప్రసాద్‌లో, 'సరే అలాగే ప్రసాద్' అనే చొరవ సరోజలో ఉన్నాయి.

రాంప్రసాద్‌కు చాలా సంతోషంగా వుంది. ఈ అజ్ఞాత హంతకుడి ధర్మమా అని తనో ఇంటివాడు కాబోతున్నాడు.

"రాం! నేను రేపు అడవికి వెళుతున్నాను. ఈ 'దిస్ మాంతి సియా' గురించి పరిశోధన గురించి. నువ్వూ రారాదూ..."

రాంప్రసాద్ గాభరాగా అన్నాడు. "ఆ అడవిలో హంతకుడు తిరుగుతున్నాడు, నువ్వు ఆడదానివి ఒంటరిగా..."

"అలా అనుకుంటే పరిశోధన ఎలా సాగుతుంది! అయినా నువ్వూ వస్తున్నావుగా..."

"నేను ఎలాగూ అటు వెళ్లాలి... నీకు తోడుగా కూడా వుండొచ్చు— రేపు ఎన్ని గంటలకు..."

"ఉదయం ఆరు గంటలకు బయలుదేరాలి... నీ జీపు తీసుకురాకు— నడిచి..."

రాంప్రసాద్ అనుకున్నాడు. 'నా జీపు కాదు— అసిస్టెంట్స్‌ను కూడా తీసుకురాను — నీతో ఏకాంతం గురించి ఎవరికయినా ఎందుకు చెప్పాలి'

ఆ క్షణంలో అతనికి తెలియదు. ఈ చిన్న 'ఓవర్ కాన్ఫిడెన్స్' ఏమరుపాటు ఫలితం ఎంత దారుణంగా వుంటుందో—

మహా మేధావులు చేసే అతి సాధారణమైన తప్పు— ఓవర్ కాన్ఫిడెన్సుతో—

***

మర్నాడు ఉదయం అడవికి బయలుదేరారు సరోజ, రాంప్రసాద్.

సరోజ ఓ చేతి సంచీ భుజానికి తగిలించుకుంది.

చీకటి తెరలు విచ్చుకుని, అరుణ కిరణుడు, తెల్లటి పాప్లిన్ గుడ్డలో చుట్టిన ఎర్రగులాబీలా కనీకనపడకుండా వున్నాడు.

యూనివర్శిటీ దాటి వాళ్ళిద్దరూ అడవిలో ప్రవేశించారు. కొంతదూరం వరకు జనసందోహం బాగానే వుంది. యాత్రికులు. ప్రపంచంలో విశిష్ఠ విఖ్యాతి చెందిన దేవాలయం వుంది అక్కడ.

క్రమంగా అడవి చిక్కబడుతోంది. జనం పలచబడ్డారు. మనిషికి సంబంధించిన శబ్దాలు— మాటలు, వాహనాల రణగొణ ధ్వనులు దూరమయ్యాయి.

జంతువులూ, పక్షులూ, గాలి దూసుకుపోగా చెట్లూ చేసే ధ్వనులు ఎక్కువవుతున్నాయి.

రాంప్రసాద్ పైజమా, లాల్చీ వేసుకున్నాడు. లాల్చీ క్రింద ఎవరికీ కనపడకుండా దాచిన పవర్‌ఫుల్ పోలీసు స్పెషల్ రివాల్వర్

సరోజ చెట్లను, మొక్కలనూ పరిశీలిస్తూ ఏదో నోట్స్ రాసుకుంటూ నడుస్తోంది

ఈ అడవిలో, ఏకాంతంలో, తన మనసులో మాట చెప్పాలనుకున్నాడు రాంప్రసాద్.



గలగలమని పారుతున్న సెలయేరు దాటి ఇంకా ముందుకెళ్లారు ఇద్దరూ.

నలమలై అడవుల్లో రాళ్లు ఎక్కువే. అక్కడక్కడ నేలమీద నిలువెత్తు పచ్చిక.

ఫారెస్టు డిపార్టుమెంట్ వాళ్లెవరూ వంటరిగా అటు రావడం లేదు. అజ్ఞాత హంతకుడి భయం...

ఓచోట ఆగాడు రాంప్రసాద్.

"సరూ! నీ దిస్ మాంతి సియా చెట్టు దొరికిందా!"

"లేదు రాం. ఇంకో మైలు నడిస్తే ఓ సరస్సు వస్తుంది. దాని వద్దన వుంటుంది ఈ చెట్టు..."

"ఇదివరకు వచ్చావా?"

"మా స్టూడెంట్స్‌తో వచ్చా. ఈ పాటికి తిరుగుప్రయాణం కట్టాం. అప్పుడంత రిలాక్స్‌డ్‌గా ఎక్కడున్నాం—"

"ఇప్పుడు రిలాక్స్‌డ్‌గా వున్నావా?" అడిగాడు రాంప్రసాద్.

"ఆ... చెట్టంత మొగాడివి నువ్వుండగా భయం ఏమిటి? పోలీసువి— పైగా రివాల్వర్..." ఎత్తిపొడుస్తున్నట్లుగా, జోక్‌గా అంది సరోజ.

కొంత దూరం నడిచారు. అక్కడ నేల వంపుగా అయి క్రిందికి పల్లంగా అయింది.

ఫర్లాంగు దూరంలో సరస్సు...

సరస్సు వద్దకి వచ్చారు. మానవ సంచారంలేని ఆ ప్రదేశం భయంకరంగా వుంది.

దూరంగా పక్షులు చేసే ధ్వని తప్ప అంతా నిశ్శబ్దం.

"నీ దిస్ మాంతిసియా ప్రభావమా? ఇక్కడ పక్షులుకూడా లేవు" నవ్వి అన్నాడు రాంప్రసాద్.

"మధ్యాహ్నం అయింది. ముందు భోజనం చేసి?" సరోజ అంది.

"నేను సరస్సులో స్నానం చేసి వస్తాను. ఈ లోపల నువ్వు నీ చెట్టు సంగతి చూసుకో" జోక్ చేశాడు రాంప్రసాద్.

రాంప్రసాద్ బట్టలు విప్పి గట్టున పెట్టి చెర్లో దిగాడు... చల్లగా హాయిగా ఉంది.

సరోజ అక్కడున్న చెట్ల సముదాయంలో మాయమైంది.

అరగంట తర్వాత రాంప్రసాద్ బయటకు వచ్చాడు.

సరోజ జాడలేదు.

చెరువు గట్టున అలాగే పడుకున్నాడు. ఆదమరచి కునుకుతీసాడు.

నిశ్శబ్దం... భయంకరమైన నిశ్శబ్దం...

ఉలిక్కిపడి లేచాడు రాంప్రసాద్... సరోజ ఏదీ? ఏమైంది? తనకేమయింది— ఇంత ఏమరుపాటు?

కళ్లు తెరిచిన రాంప్రసాద్ ఆశ్చర్యంతో అరిచాడు. "నువ్వా!"

ఎదురుగా సరోజ— చేతిలో పెద్ద రాయి—

ఆమె కళ్లు తోడేలు కళ్లలా మెరుస్తున్నాయి— నోరు వికృతంగా మెలి తిరిగి వుంది. ఏదో ట్రాన్స్‌లో వున్నట్టుగా వుంది.

"నువ్వా! అది నువ్వా! అజ్ఞాత హంతకుడివి నువ్వా!" నూతిలోంచి వచ్చినట్టు రాంప్రసాద్ మాటలు.

రాంప్రసాద్ కాళ్ళు 'ఫట్'మన్న శబ్దం

తో విరిగాయి, రాయి బరువుతో.

'అమ్మా!' అన్న అరుపు అడవంతా ప్రతిధ్వనించింది.

అతడు లేచి ఎదుర్కొనే సమయం లేదు— షాక్— దిగ్భ్రమ— మరో రాయితో ఎదురుగా సరోజ— ఆమె ముఖం మరీ వికృతంగా మారింది— ఇప్పుడు—

"ఇది ఆ మొక్క ప్రభావమేనా! నీలో అజ్ఞాత హంతకుడిని అది మేల్కొలిపిందా? అయితే అష్టలక్ష్మి ఎలా పోయింది..." అతని ఆలోచనలు పూర్తికాకముందే అతని తల బద్దలయింది.

సరోజ రాంప్రసాద్ శవాన్ని నీటిలోకి తోసేసింది. మరొక్కసారి ఆ చెరువుకేసి చూసి వికృతంగా నవ్వింది. అడవి దద్దరిల్లేలా ... దూరంగా వున్న చెట్లమీద పిట్టలు ప్రాణభయంతో కకావికలై ఎగిరిపోయాయి.

నరబలి తీసుకున్న రాక్షసిలా వుంది ఆమె అప్పుడు.

గబగబా నడుచుకుంటూ గట్టెక్కింది. అడవిలో బాగా దారి తెలిసిన దానిలా వేగంగా నడుస్తూ యూనివర్శిటీ క్వార్టర్స్‌లోని తన బంగ్లాకి వెళ్లింది.

అప్పటికే చీకటి పడింది.

సంచీ మూలన పడేసి మంచంమీద పడిపోయింది. ఆమె అలా వాలగానే వెల్లువలా దుఃఖం ముంచుకొచ్చింది. దిక్కులు బద్దలయ్యేట్లు ఆనకట్ట తెగినట్టు ఏడ్చింది— పెద్ద పెట్టున మొదటిసారి— ఆమె జీవితంలో.

దూరంగా వున్న క్వార్టర్స్— ఆమె రోదన ఎవరికీ వినపడదు.

ఈ 'దిస్ మాంతిసియా' ప్రభావంనుంచి బయటపడ్డాననుకుని భ్రమపడ్డాను. నాలో నిద్రాణంగా వున్న పశుప్రవృత్తి ఆ చెట్టు దగ్గరకు రాగానే మేల్కొంటుంది. అది ఎందర్నో బలి తీసుకుంది. అష్టలక్ష్మి అలాగే పోయింది... కాని నువ్వంటే నాకెందుకు ద్వేషం... నువ్వు నన్ను ఆపి



## ప్రేమకోసం!

పీతాంబరంతో చిదంబర రహస్యం చెప్పాడు చిదంబరం "మన ఆఫీసులో పనిచేసే షీలా ప్రేమకోసం ముగ్గురు గుమాస్తాలు పోటీ పడుతున్నారోయ్"

"చివరికి షీలాని పెళ్ళాడేది ఎవరంటావు?"

"ఎవరూ కాదు, ఎందుకంటే ముగ్గురూ పెళ్ళయినవాళ్ళే!??

"...!?!"

—పోలిశెట్టి మనిత (వడ్లమూడు)

వుండవలసింది— లేదా నువ్వూ నాతో రావలసింది. నా భావాలను నేను జయించి వుండేదాన్నేమో నువ్వు పక్కనుంటే...

ఆమె అలా గొణుక్కుంటూనే వుండగా నిద్రపట్టింది.

తెల్లవారింది. ఆ వెలుగులో ఆమెలోని ఓ చీకటి గది మూసుకుపోయింది. రాంప్రసాద్ ఆమె మస్తిష్కంనుంచి తొలగిపోయాడు.

ప్రొఫెసర్ ఆఫ్ బోటనీ సరోజినీదేవి విధులకు హాజరయింది మామూలుగా. రాత్రి జరిగిన దాని ఛాయలేం లేవు ఆమెలో...

ఎన్నో హత్యలను సునాయాసంగా పరిష్కరించిన రాంప్రసాద్ దిక్కులేకుండా చెరువులో పడివున్నాడు.

అజ్ఞాత హంతకుడి మిస్టరీ ఇంకా అలాగే వుంది.



డిజైన్: ఆర్. తారా బాలకృష్ణ (హైదరాబాద్)